



# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక






సంపుటి: 01 సంచిక : 242. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.15.06.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో టెంపుల్ టూరిజాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి దేవాలయంలో ఆషాడ బోనాలను ఈసారి ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. దేవాలయాల అభివృద్ధికి సీజీఎఫ్ నిధులను పారదర్శకంగా వినియోగించాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో దేవాదాయ శాఖ సీజీఎఫ్ కమిటీ సమావేశం జరిగింది. అందులో మంత్రితో పాటు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, డైరెక్టర్ వెంకట్రావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, ఉన్నతాధికారులు, ఈఓలు, సీజీఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బడ్జెట్ అనుమతులు, సీజీఎఫ్ నిధుల కోసం వచ్చిన విజ్ఞప్తుల మీద అధికారులతో మంత్రి సమగ్రంగా చర్చించారు. రూ. 72.47 కోట్ల విలువైన 297 పనులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ సీజీఎఫ్ పనులపై క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం సరికాదన్నారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధుల సూచనలనే పంపకుండా క్షేత్ర స్థాయిలో ఈఓలు పరిశీలించి, సరైన అంచనాలు వేయాలని సూచించారు. చిన్న చిన్న ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. టెంపుల్ టూరిజం సర్క్యూట్లపై మరింత కసరత్తు చేయాలని సూచించారు. ఒక



జిల్లాలోని మూడు ప్రధాన ఆలయాలను కలిపి సర్క్యూట్‌గా ప్రణాళికలు రూపొందించి ముందుకెళ్లాలన్నారు. ప్రముఖ ఆలయాలకు భక్తులు, పర్యాటకులను రప్పించడంతో పాటు మార్గమధ్యంలో ఉన్న సందర్శక ప్రాంతాలు తిలకించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

## ఏఐజీ ఆస్పత్రికి కేసీఆర్

శేరిలింగంపల్లి :అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జనరల్ చెకప్ కోసం శుక్రవారం రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి వచ్చారు. రెగ్యులర్ చెకప్‌లో భాగంగా కేసీఆర్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇదిలా ఉంటే బుధవారం కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరైనప్పుడు ఆయన స్వల్ప అస్వస్థతకు గురైనట్టు వార్తలు వినిపించాయి. అనంతరం రెండు రోజులకే ఆస్పత్రికి రావడం కేసీఆర్ ఆరోగ్యంపై కొంత ఆందోళన కలిగిస్తోంది. అయితే సాధారణ వైద్య



పరీక్షల కోసం ఆయన తరుచుగా తమ ఆస్పత్రికి వస్తారని ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది. ఆయన వెంట కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు ఉన్నారు.

## పనిచేస్తేనే పదవులు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మేడం మీనాక్షి నటరాజన్. రాష్ట్రానికి కాంగ్రెస్ వ్యవహారాలు చూసేందుకు వచ్చిన ఏఐసీసీ ఇన్‌చార్జి. గతంలో వచ్చిన ఇన్‌చార్జీలకు భిన్నంగా ఆమె ప్రతిసారి తనదైన ముద్రను చూపిస్తూనే ఉన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై మొదట్నుంచీ దృష్టి సారించారు. పార్టీలో నాయకులకు, కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ ముందుకెళ్తున్నారు. పని చేయకుండా పదవుల కోసం ఆరాటపడే వారికి చెక్ పెడుతూ, పని చేసే నాయకులకు, కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చే దిశగా మీనాక్షి నటరాజన్ ముందుకెళ్తున్నట్టు పార్టీ శ్రేణులకు ప్రతి సందర్భంలో సంకేతాలను పంపిస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పని చేసే దిశగా పురిగొల్పుతున్నారు. అదే సమయంలో కేవలం పదవులను పట్టుకుని వేలాడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇంట్లో కూర్చుని పదవుల కోసమే తామున్నామన్నట్టు వ్యవహరించే వారి ఆశలు నెరవేరవని హెచ్చరిస్తూనే ఉన్నారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీభవన్ నుంచి డీసీసీ అధ్యక్షులతో, రాష్ట్ర సంస్థాగత నిర్మాణ పరిశీలకులతో నిర్వహించిన జూమ్ సమావేశంలోనూ మీనాక్షి నటరాజన్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. అదే సమయంలో పని చేసే వారికి పదవులు వరిస్తాయనీ, అందులోనూ సామాజిక న్యాయం అమలవుతుందని స్పష్టం చేశారు. పని చేయకుండా పదవులు కోరుకునే వారికి ఆశాభంగం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో మండల, జిల్లా కమిటీల నియామకంపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్‌లో పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని భరోసానిచ్చారు. సామాజిక న్యాయాన్ని కాపాడుతూ పార్టీలో, ప్రభుత్వంలో పదవుల పంపిణీ చేస్తున్నదని తేల్చిచెప్పారు. పదవులను పంపిణీ చేసిన విధానాన్ని వివరించారు. సమాజంలో ఎవరి వాటా వారికి ఇవ్వాలన్న సిద్ధాంతంతో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పని చేస్తున్నారని తెలిపారు. ఆయన సిద్ధాంతాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆ సిద్ధాంతాల అమల్లో భాగంగా ఇప్పటి వరకు ఇచ్చిన పదవులన్నింటిలో



సామాజిక న్యాయాన్ని పాటించినట్టు స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ ఇలాగే ఉంటుందన్నారు. పార్టీలో పని చేసిన వారందరికీ పదవులొస్తాయని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో గ్రామ స్థాయి నుంచి పార్టీ నిర్మాణం పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. చిత్తశుద్ధితో పని చేసిన వారందర్నీ పార్టీ వారి వారి స్థాయిలలో తప్పకుండా గుర్తిస్తుందని తెలిపారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను తెలంగాణలో పెద్దఎత్తున అన్ని రాష్ట్రాల కంటే బాగా చేశామని ఆయన గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేతలు కూడా తెలంగాణను ఆదర్శంగా తీసుకోవాలని ఇతర రాష్ట్రాలకు చెప్పడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. సంస్థాగత నిర్మాణం కూడా తెలంగాణలోనే బాగా జరుగుతున్నదనీ, రాష్ట్ర పరిశీలకులు, కో ఆర్డినేటర్లు బాగా పని చేస్తున్నారని తెలిపారు. మండల, జిల్లా స్థాయి కమిటీల నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## 18 నుంచి సీపీగెట్ దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో 2025-26 విద్యాసంవత్సరంలో వివిధ విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో పీజీ, ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్) నోటిఫికేషన్‌ను శుక్రవారం ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ఎం కుమార్ హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18 నుంచి సీపీగెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. దరఖాస్తుల సమర్పణకు తుది గడువు వచ్చేనెల 17 వరకు ఉందని అన్నారు. ఆలస్య రుసుం రూ.500తో అదేనెల 24 వరకు, రూ.రెండు వేలతో 28 వరకు సమర్పించేందుకు అవకాశముందని వివరించారు. సీపీగెట్ రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో ఆగస్టు మొదటి వారంలో ప్రారంభమవుతాయని చెప్పారు. రాష్ట్రంలో పీజీ కోర్సులు, ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సులు కలిపి 108 ఉన్నాయనీ, 51 సబ్జెక్టులకు రాత పరీక్షలుంటాయని అన్నారు. 297 కాలేజీల్లో గతేడాది 46,742 సీట్లున్నాయనీ, వాటిలో 21,560 భర్తీ అయ్యాయని వివరించారు. 2025-26 విద్యాసంవత్సరంలో ఈడబ్ల్యూఎస్ కింద నాలుగు వేల సీట్లు పెరిగే అవకాశముందన్నారు. దీంతో 50,742 పీజీ సీట్లు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు, శాతవాహన, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయాల్లో పీజీ, ఇంటిగ్రేటెడ్



పీజీ కోర్సుల్లో ప్రవేశాలను చేపడతామని అన్నారు. వికలాంగుల రిజర్వేషన్‌ను మూడు నుంచి ఐదు శాతానికి పెంచామని చెప్పారు.

**నాన్‌లోకల్ కోటా ఎత్తివేత : పాండురంగారెడ్డి**

గత విద్యాసంవత్సరం వరకు ఏపీ విద్యార్థులకు నాన్‌లోకల్ కోటా కింద పీజీ ప్రవేశాలను కల్పించామని సీపీగెట్ కన్వీనర్ ఐ పాండురంగారెడ్డి చెప్పారు. 2025-26 విద్యాసంవత్సరం నుంచి నాన్‌లోకల్ కోటాను ఎత్తేశామనీ, ఏపీ విద్యార్థులు కూడా మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు తరహాలో (నేషనల్ ఇంటిగ్రేషన్ కోటా) ఇతర రాష్ట్రాల కోటా కింద 20 శాతం ప్రవేశాలు పొందాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల సమర్పణ, రాతపరీక్షలు, ధ్రువపత్రాల పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందన్నారు. సీటు కేటాయించిన తర్వాత కాలేజీలకు వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. ఈ సంవత్సరానికి సంబంధించిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ ఉండాలని సూచించారు. లేదంటే విద్యార్థులు ప్రవేశాల సమయంలో ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. సీపీగెట్ దరఖాస్తు ఫీజు ఎస్సీ,ఎస్టీలు రూ.600, ఇతరులు రూ.800 చెల్లించాలని కోరారు.

**ఓయూ, మహిళా వర్సిటీ విభజన ప్రక్రియ ప్రారంభం : కుమార్**

ఓయూ, మహిళా విశ్వవిద్యాలయం విభజన ఇంకా కాలేదని ఉస్మానియా వీసీ ఎం కుమార్ చెప్పారు. ఆ ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. బోధన, బోధనేతర సిబ్బందికి ఆప్షన్ సౌకర్యం కల్పిస్తామనీ, ఓయూలో పనిచేస్తారా?, మహిళా వర్సిటీలో పనిచేస్తారా?అనేది అడిగి నిర్ణయం తీసుకుంటామని వివరించారు. ఎక్కువ మంది ఓయూకు ఆప్షన్ ఇస్తే తాత్కాలిక ప్రాతిపదికన కొంతమందిని మహిళా వర్సిటీకి కేటాయిస్తామనీ, ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపడతామని చెప్పారు. 2018లో పీహెచ్‌డీ ప్రవేశం పొంది వారి గడువు ముగిసిపోయిందన్నారు. వారు పీహెచ్‌డీ పరిశోధన ప్రాజెక్టును జులై 31 వరకు సమర్పించేందుకు గడువు ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ ఇటిక్యాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, శాతవాహన వర్సిటీ వీసీ యు ఉమేష్‌కుమార్, మహిళా వర్సిటీ వీసీ సూర్య ధనుంజరు తదితరులు పాల్గొన్నారు.

## నిలువు దోపిడీ.. మొక్కుబడి తనిఖీలకే వ్యవసాయ శాఖ పరిమితం

మెదక్ : అమృత్ తెలంగాణ: ఏ కంపెనీకి చెందిన హైబ్రీడ్ విత్తన ప్యాకెట్ అయినా రూ.901కి మాత్రమే విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. క్షేత్ర స్థాయిలో మాత్రం అదనంగా రూ.100 వసూలు చేస్తున్నారు. సోయాబీన్ విత్తనాల ధర రూ.2400 మాత్రమే ఉండగా రైతుల నుంచి రూ.2500 తీసుకుంటున్నారు. నగదు రూపంలో అదనంగా డబ్బులు తీసుకుంటున్న వ్యాపారులు రసీదులో మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ధరల్ని మాత్రమే రాస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే విత్తనాల కొరత ఉందనే సాకు చెబుతున్నారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం ఈదులపల్లికి చెందిన రైతు నర్సింహులు విత్తనాల కోసం మండల కేంద్రంలోని ఓ ఫర్టిలైజర్స్ దుకాణానికి వెళ్లాడు. నాలుగెకరాల భూమిలో పత్తి, సోయాబీన్, మిరప పంటలు సాగు చేసేందుకు విత్తనాలు ఇవ్వాలని అడిగాడు. ఆద్య కంపెనీకి చెందిన నాలుగు పత్తి విత్తన ప్యాకెట్లు (ఒక్కటి 475 గ్రాములు), ఒక సోయాబీన్ సీడ్ సంచి (30 కిలోలు), మిరప విత్తనాలు కావాలని అడిగాడు. సదరు వ్యాపారి పత్తి ప్యాకెట్ ధర రూ.900 చొప్పున నాలుగు ప్యాకెట్లకు రూ.3600, సోయాకు రూ.2400, ఇతర విత్తనాలకు రూ.900 బిల్లు వేశాడు. నగదుగా మాత్రం రూ.400 అదనంగా తీసుకున్నాడు. రసీదులో వేసిన ధరల కంటే ఎక్కువ ఎలా తీసుకుంటారు అని రైతు ప్రశ్నించాడు. పత్తి విత్తనాలపై ప్యాకెట్‌కు రూ.100 అదనంగా ఇవ్వాల్సిందేనని వ్యాపారి చెప్పాడు. అదే రైతు.. మరో ఎరువుల దుకాణంలో సోయాబీన్ విత్తన సంచి ఇవ్వమని అడిగాడు. ఎంఆర్‌పీ ధర రూ.2400 ఉండగా వ్యాపారి మాత్రం రూ.2500 ఇవ్వాలని చెప్పాడు. పత్తి ప్యాకెట్ ధర రూ.901 ధర వేసిన వ్యాపారి సోయాబీన్‌కు మాత్రం రూ.2500 ధర చెప్పాడు. రైతుల అమాయకత్వాన్ని బట్టి వ్యాపారులు ఒక్కొక్కరు ఒక్కో రీతిగా విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తూ రైతుల్ని నిలువు దోపిడీ చేస్తున్న పరిస్థితి. సదాశివపేట మండలంలోనే 30 ఫర్టిలైజర్ దుకాణాలున్నాయి. వీటిల్లో కోట్ల రూపాయల విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వ్యాపారం సాగుతోంది. ప్రతి మండలంలోనూ పత్తి, సోయాబీన్, మిరప వంటి పంటల సాగు విస్తీర్ణాన్ని బట్టి 10 నుంచి 15 వరకు ఫర్టిలైజర్ దుకాణాలున్నాయి. సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 3.34 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగవుతోంది. సుమారు 6 లక్షల వరకు పత్తి విత్తనాల అవసరముంటుంది. సగటున ఒక్క ప్యాకెట్‌పై రూ.100 చొప్పున పత్తి, సోయాబీన్ విత్తనాలపై వసూలు చేస్తున్న వ్యాపారులు రూ.6 కోట్లకుపైనే రైతుల నుంచి అధిక ధరల పేరిట లూటీ చేస్తున్న పరిస్థితి ఉంది. సిద్దిపేట జిల్లాలోనూ 1.50 లక్షల ఎకరాల్లో పత్తి, మెదక్ జిల్లాలో 50 వేల ఎకరాల్లో పత్తి సాగవ్వనుంది. రెండు జిల్లాల్లోనూ 3.5 లక్షల వరకు పత్తి విత్తన ప్యాకెట్ల వ్యాపారం సాగనుంది.

**డిమాండ్ పేర అధిక ధర..**

**తక్కువ ధరకు కల్తీ విత్తనాలు**

పత్తి విత్తనాలకు సంబంధించి బ్రాండెడ్ హైబ్రీడ్ విత్తనాలు బీటీ-1, బీటీ-2




రకాల కొరత ఉందని చెప్పి ఎంఆర్‌పీ ధర రూ.901గా ఉంటే అదనంగా రూ.100 వసూలు చేస్తున్నారు. హైబ్రీడ్ విత్తనాల గురించి రైతులకు శాస్త్రీయమైన అవగాహన లేకపోవడంతో వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. మరి కొందరేమో నిషేధించబడిన బీటీ-3 పత్తి విత్తనాలను తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. బీటీ-2 కంటే బీటీ-3 విత్తనాలు సాగు చేస్తే 30 శాతం అధిక దిగుబడి వస్తుందని, దోమపోటు అస్సలు రాదని చెప్పి రూ.ఐదారు వందలకే ప్యాకెట్ విత్తనాలను విడిగా విక్రయిస్తున్నారు.

**తనిఖీలు పట్టని వ్యవసాయ అధికారులు**


ఇంతజరుగుతున్నా వ్యవసాయ అధికారులు తనిఖీలు చేయడంలేదు. పత్తి పంటకు సంబంధించిన విత్తనాల గురించి రైతుల్లో అవగాహన కల్పించాల్సిన వ్యవసాయ శాఖ కంపెనీలకు భయపడి.. అసలు విషయాలను మరుగున పెడుతున్నట్టు తెలిసింది. ఎంఆర్‌పీ ధరలకు మాత్రమే విత్తనాలను విక్రయించడమే కాకుండా రసీదులు తప్పని సరిగా ఇవ్వాలని చెబుతున్నారు. వ్యాపారులు మాత్రం నగదు రూపంలో అదనంగా వసూలు చేసి రసీదులో మాత్రం ఎంఆర్‌పీ ధరల్నే రాస్తున్నారు. పెద్దాపూర్, సదాశివపేట ఇతర ప్రాంతాల్లోని ఫర్టిలైజర్స్ దుకాణాల్లో నిషేధిత గడ్డి మందు, చీడల నివారణ కోసం వాడే ఆయిల్ ప్యాకెట్లను విక్రయిస్తున్నారు.

**నిఘా లేకపోవడం వల్లే రైతులకు నష్టం :**

**గొల్లపల్లి జయరాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి**

విత్తనాలు విక్రయించే వ్యాపారులు రైతుల్ని దోపిడీకి గురి చేస్తున్నారు. పత్తి, సోయాబీన్ విత్తనాలను ఎంఆర్‌పీ ధరల కంటే రూ.100 అదనంగా తీసుకుంటున్నారు. ఒక్కో రైతు పది ఎకరాల్లో పత్తి వేస్తే 20 ప్యాకెట్లపైన రూ.2 వేల వరకు అదనంగా విత్తనాల భారం మోయాల్సి వస్తుంది. విజిలెన్స్, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు మొక్కుబడి తనిఖీలు చేస్తున్నా కఠిన చర్యలు తీసుకోవడంలేదు. అధిక ధరలకు విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి.

## విద్యుత్‌రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించండి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో విద్యుత్‌రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జీ సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారంనాడాయన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను ప్రజాభవన్‌లోని నివాసంలో కలిశారు. తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (327) రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, రాష్ట్ర కనీస వేతనాల సలహాబోర్డు చైర్మెన్ జనక్‌ప్రసాద్, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ ఆర్డీ చంద్రశేఖర్ తదితరులు డిప్యూటీ సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి విద్యుత్‌రంగ కార్మికుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఆర్టిజన్ కార్మికులకు గ్రేడ్ మార్పు, ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపచేయాలనీ, 1999 ఫిబ్రవరి 1 నుంచి 2004 వరకు ఉద్యోగంలో చేరినవారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. విద్యుత్‌సంస్థల్లో మిగిలిఉన్న 6,500 మంది అన్‌మ్యాన్డ్, కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలనీ, సబ్‌స్టేషన్లలో ఖాళీలు భర్తీ చేయాలనీ, జేఎల్ఎం ఖాళీలు భర్తీ చేయాలనీ, విద్యార్హతతో సంబంధం లేకుండా ట్రాన్స్‌కో సీబీడీ గ్యాంగ్‌లో పనిచేస్తున్న ఆర్టిజన్లకు గ్రేడ్-1 జీతం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కారుణ్య నియమాకాల వయస్సును 46 ఏండ్లకు పెంచాలనీ, పదోన్నతులు ఇవ్వాలని కోరారు. దీనిపై డిప్యూటీ సీఎం స్పందిస్తూ విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పి చైర్మన్ జుట్టు అశోక్.., డిసిసిబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్.



బాధిత కుటుంబాన్ని ఫార్మర్శించిన దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జూన్ 13 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలం నందన్ గ్రామములో గత నెలలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడీ మృతి చెందిన సామా రూపేష్ రెడ్డి, కుటుంబాన్ని పరామర్శించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు జుట్టు అశోక్, డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్, పర్మర్శించి వారి నాన్న గారైనా జనార్దన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ఓదార్చడం జరిగింది ఈ కార్యక్రమలో తాజా మాజీ ఎంపీటీసీ దాసరి మధు, ఆత్మ డైరెక్టర్, గోనె లక్ష్మీకాంత్, తది తరులు పాల్గొన్నారు

## 20వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు....

### బుద్ధా అంబేద్కర్ ఐడల్ ప్రొటెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దిక్షాలు.



నిర్మల్ జిల్లా బైంసా జూన్ 14 అమృత్ తెలంగాణ బుద్ధుడి విగ్రహాన్ని పున ప్రతిష్టించాలని ధోడాపూర్, బోరిగాం గ్రామ మహిళలు పురుషులు పాల్గొని మదత్తు పలికరు, ప్రభుత్వం మాతో చర్చలు జరిపగ, మా కమిటీ డిమాండ్స్ తెలియజేశాము, తొలగించిన బుద్ధ విగ్రహంను వెంటనే పునః ప్రతిష్టించాలి, విహార్ కోసం రెండు ఎకరాలు భూమి కేటాయించాలి, SC బాధితుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి, దాడి చేసిన దుండగులను హత్యయత్నం కేసు పెట్టి వెంటనే అరెస్ట్ చేయాలి, కుల నిర్ములన నిర్మూలించడానికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని మా డిమాండ్స్ తెలియజేయడంతో పై అధికారులకు తెలియజేస్తామని హామీ ఇస్తూ కాలయాపన చేస్తే, మా నిరాహార దిక్షాలో మార్పు చేసి పెద్ద ఎత్తున ఉద్యమలను నడుపుతామణి హెచ్చరించినము, కమిటీ సభ్యులు - అధ్యక్షులు న్యాయవాది దేవిదాస్ హస్డే, రాజారామ్ దాసరి, లక్ష్మణ్ హాట్టేరావు, రమేష్ బాబు, గంగాధర్ జాడే, ఆనందరావు బోతే, మాణిక్ దగ్డే, తదితరులు హాజరున్నారు,

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన - ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ సోనాల మండలం న్యూస్ : సోనాల మండలంలోని దేవుల నాయక్ తండా గ్రామానికి చెందిన గణేష్ (టీచర్) భార్య ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆడే గజేందర్ వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు అయన వెంట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జన్నారం ఎఫ్డీఓగా రామ్మోహాన్




జన్నారం :అమృత్ తెలంగాణ: కవ్వాల్ టైగర్ జోన్ జన్నారం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ గా రామ్మోహన్ ను నియమిస్తూ అటవీశాఖ రాష్ట్ర ముఖ్య అధికారిణి సువర్ణ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం రామ్మోహన్ దూలపల్లి (హైదరాబాద్ ఫారెస్ట్ అకాడమీ)లో రేంజ్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్నారు. 20 నెలలుగా జన్నారం ఎఫ్డిఓ పోస్ట్ ఖాళీ ఉండటంతో ఎట్టకేలకు రామ్మోహన్ తో భర్తీ చేశారు. త్వరలో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

## టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కను సన్మానించిన ఇచ్చోడ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి





అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ : ఉట్నూర్: టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన ఆత్రం సుగుణక్కను కాంగ్రెస్ పార్టీ ఇచ్చోడ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని సుగుణక్క నివాసంలో పలువురు మండల కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు సుగుణక్కకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతనిలి కలిసి కట్టుగా పని చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచెయ్యాలని సుగుణక్క వారికి సూచించారు.

## లక్ష్మీ నరసింహ కాల్వ డైరెక్ట్ గా పూదరి శివకుమార్



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ కాల్వ లక్ష్మీనరసింహస్వామి మందిరం రెండవసారి డైరెక్టర్ గా ఎన్నికైన లిపుదారి. శివ కుమార్ నిర్మల్ మున్నూరు కాపు సంఘం సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంట రాకేష్ & ఆర్ చిరంజీవి & లిఆడప. నవీన్ & కందుల శేఖర్ & బద్రి శేఖర్ & పోగుల శేఖర్ & గంద్రత్ శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది

## సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి - ఆడే గజేందర్



సన్న బియ్యంను పరిశీలిస్తున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ సోనాల మండలం న్యూస్ : సోనాల మండల కేంద్రంలోని రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ లబ్ధిదారులతో మాట్లాడిన ఆడే గజేందర్ ఆశీర్వాదం ఇస్తున్న సోనాల మహిళలు సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి చేకూరుతుందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పేర్కొన్నారు. శనివారం, సోనాల మండల కేంద్రంలోని రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. లబ్దిదారులకు సజావుగా బియ్యం పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ సన్న బియ్యాన్ని ప్రజలంతా వినియోగించు కోవాలని ఆడే గజేందర్ కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం..

బజార్ హత్నూర్: అమృత్ తెలంగాణ:మండలంలోని జాతర్ల గ్రామంలోని నాగోబా, వెంకటేశ్వర ఆలయ సముదాయం వద్ద సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మాడగుడ, పార్డి, పాట్నాపూర్ పాఠశాలల విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ లు పాల్గొని విద్యార్థులతో అక్షరాభ్యాసాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరాభ్యాసంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పిల్లల చదువు ప్రారంభానికి ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పిల్లలు మంచి చదువు చదివి ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి ని కలిసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి,

### ముధోల్ నియోజకవర్గం అభివృద్ధి కి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు



ముధోల్ నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రికి విన్నవించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి,

నిర్మల్ జిల్లా ముధోల్ జూన్ 14 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజక వర్గ0లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలనీ దీని కొరకు అవసరం అయినా స్థలం కూడా సిద్ధంగా ఉన్నదని ఇదివరకే మంజూరుఅయినా అర్లి బ్రిడ్జి ను రి శాంక్షన్,కు (అనుమతి ఇవ్వాలని అదే విధంగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి పుణ్యక్షేత్రం లో ఇది వరకే మంజూరు అయినా42 కోట్ల రూపాయిల పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు ప్రారంభించలని, 2023 వర్ష కాలం లో అతి భారీ వర్షాల వల్ల నష్టం జరిగిన చెరువులకు సంబంధిత అధికారులు వాటి మారమ్మత్తు లకు ఇస్టిమేట్ చేసి పంపటం జరిగింది. వాటికీ నిధులు మంజూరు


చేసి రైతులకు సహాయ పడాలని మరియు ముధోల్ నియోజకవర్గం అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలనీ కోరటం జరిగింది.

## రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వండి

### కుబీర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ కుబీర్ మేనేజర్ లను కలిసిన సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ దళారుల బారి నుండి """"వ్యవసాయదారులను కాపాడాలని కోరారు



UBI మేనేజర్ రాహుల్ దబాంగేకు వినతి పత్రం అందిస్తున్న SJWHRC ప్రతినిధి




దళారుల బారి నుండి రైతులను కాపాడాలంటూ టీజీబీ కుబీర్ మేనేజర్కు వినతి పత్రం అందిస్తున్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి.

నిర్మల్ జిల్లా కుబీర్ జూన్ 13 అమృత్ తెలంగాణ క్రాప్ లోన్లు రెన్యువల్ చేసుకోవడానికి, దళారులను నమ్మి మోసపోతున్నారని,మూడవ వ్యక్తి ప్రమేయం లేకుండా ఖాతాదారునికి,బ్యాంకుకు మాత్రమే లావాదేవీల సంబంధం ఉండేటట్టు చూడాలని కోరగా......... సానుకూలంగా స్పందించిన రెండు బ్యాంకుల మేనేజర్లు టిజిబి మేనేజర్ జయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ """"రైతులు ఎవరు కూడా మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించి మోసపోకూడదని, మీ వద్ద డబ్బులు లేకపోతే, బ్యాంకుకు వచ్చి వడ్డీ ఎంత ఉందో తెలుసుకొని, వడ్డీ మాత్రం కట్టండి రెన్యువల్ తప్పకుండా చేస్తామని హామీ""""" ఇవ్వడం జరిగింది. ఈ మాట విన్న రైతుల కళ్ళల్లో పట్టలేని సంతోషం వచ్చి,మేనేజర్ లకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు అదే విధంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కుబీర్ మేనేజర్ ఏ.రాహుల్కు వినతి పత్రం అందించి 1. దళారుల మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ఖాతాదారులకు, బ్యాంకుకు మాత్రమే లావాదేవీల సంబంధం ఉండాలని 2. అదే విధంగా గ్రామీణ ప్రజల సౌకర్యార్థం """"బ్యాంకుమిత్ర సర్వీస్ పాయింట్స్""""ఏ ఏ గ్రామాలకు కేటాయించారో,అవి ఆ గ్రామాలలోనే, ఆ లోకేషన్లలోనే పని చేసేటట్టు చూడాలని 3. ఇన్సూరెన్స్ యొక్క ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన కల్పించి,వారి స్తోమతకు తగిన విధంగా ఇన్సూరెన్స్ చేయాలని,4. ATM యొక్క ప్రాముఖ్యతను, ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తిస్తుందనే విషయాన్ని రైతులకు తెలియజేయాలని కోరగా-సానుకూలంగా స్పందించిన బ్యాంకు మేనేజర్ ఏ రాహుల్ తప్పకుండా ఎట్టి పరిస్థితులలో దళారులు బ్యాంకులోకి రాకుండా చూస్తామని,"బ్యాంకుమిత్ర లోకేషన్లలోనే పనిచేసేటట్టు చూస్తామని, ఇన్సూరెన్స్ లపై అవగాహన కూడా ప్రజలకు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అలికే దత్తాత్రి, సూది పీరాజి, ప్రతాప్ సింగ్,ఆడే రోహిదాస్, జాదవ్ బాలాజీ,సాంగ్వి రమేష్ మరియు పలువురు ఖాతాదారులు, గ్రామస్తులు ఉన్నారు.

## ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి - ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తాడిత పీడిత వర్గాల నాయకుడు మైలారపు ఆడేల్లు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆపరేషన్ కగార్ లో భాగంగా బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో చనిపోయిన బోథ్ మండలం పోచ్చేర గ్రామానికి చెందిన మైలారపు ఆడేల్లుఏభాస్కర్ కుటుంబాన్ని బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిలబడి దాదాపు 33 సంవత్సరాలు అజ్ఞాతవాసం ఉంటూ దండకారణ్యంలో పేదలకు పోడు భూముల పంపిణీ, విద్య పై అవగాహన పెంచిన వ్యక్తి ఆడేల్లు అని పేర్కొన్నారు ఆయన మరణం తీవ్రంగా బాధించిందని కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని డిమాండ్ చేశారు అనంతరం వారి సోదరులకు ప్రభుత్వం నుండి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని, తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్డు గంగారెడ్డి,ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ & PACS డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతన్న ,బోథ్ మాజీ ఎంపీటీసీ మహేందర్,బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, బోథ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు ఇట్టేడి రాజు రెడ్డి,గాజుల పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి, చెట్లపల్లి అనీల్, మోహమ్మద్, రవి ,గడ్డల నారాయణ,అబుద్, శివకాంత్, ప్రవీణ్, శేఖర్, గుండ్ల బోజన్న, నాగేందర్ ,అన్నమయ, వంశీ రెడ్డి, ప్రవీణ్ ,రాజేశ్వర్ రెడ్డి, ఆశిష్ రెడ్డి, రాజేశ్వర్, ఆశన్న, గంగారెడ్డి, ప్రభాకర్, నారాయణ, స్వామి, నవీన్, సాగర్, ప్రవీణ్, సుభాష్, గంగన్న, డి రాజేశ్వర్, రాము, సురేష్, కమల్, తిరుపతి, భూమేష్, నడిపి గంగయ్య, ఎం ప్రభాకర్, బి రాజు, కే నగేష్, క్రాంతి, కరుణాకర్, అనిల్, ఏం అడిల్లు, పి చిన్నయ్య, రంజిత్, డి రాజు, డి వినీత్, రాజేశ్వర్, యువ నాయకులు యండి సద్దాం, మౌలానా ,గజ్జెల అశోక్, సింగారి స్వామి.... తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

## సర్టిఫికెట్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి





సర్టిఫికెట్స్ అందజేస్తున్న జిల్లా పాలన అధికారి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఒకరికి రక్తదానం చేస్తే ప్రాణం కాపాడిన వారం అవుతామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల ఆవరణలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అనేది అన్ని దానాల కంటే గొప్ప దానం అని అన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చినప్పుడే ఆపద సమయంలో ఉపయోగ పడుతుందని, రక్తం ఏ సమయంలో ఎప్పుడు అవసరం అవుతుందో ఎవరికి తెలియదన్నారు .ప్రమాదాల బారిన పడిన సమయంలో గర్భిణీలకు తలసేమియా కొన్ని రకాల ఆపరేషన్ల కు రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఇలా రకరకాల సమయాల్లో రక్తం అవసరమవుతుందని, జిల్లా లో గొప్పగా చెప్పుకోవాలంటే స్వచ్ఛంద సంస్థలు రక్తదానాల శిబిరాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఆపదలో ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయని, జిల్లాలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు రక్తదానం శిబిరాలు నిర్వహించటం అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం ఉంటే స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల లోని బ్లడ్ బ్యాంక్ రాష్ట్రంలో మొదటి స్థానం లో ఉందని, అందుకు స్వచ్ఛంద సంస్థల కీలక పాత్ర ఎంతో ఉందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు రక్తదాన శిబిరాలు నిర్వహించడం వల్ల రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్ కు గొప్ప పేరు తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా వచ్చిందని ఈ సందర్భంగా కలెక్టర్ కొనియాడారు. రక్తదానం పై మరింత అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. రక్తదాన దినోత్సవ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ఆర్ ఎం ఓ సాయి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కృష్ణ, అబ్దుల్ అజీజ్, పసుపుల రాజు, రామచంద్ర మహాత్మా, హేమావతి, సత్యం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గురై రిమ్స్ లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఇటీవలే పిడుగుపాటుకు గురై రిమ్స్ లో చికిత్స పొందుతున్న బాధితులను శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరామర్శించి, వారి ఆరోగ్య స్థితిగతులను వైద్యులను అడిగి తెలుసుకొని, మంచి ట్రీట్మెంట్ అందించి త్వరగా కోలుకొనేల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం ఎమర్జెన్సీ వార్డు లోని మరుగుదొడ్లను పరిశీలించి శుభ్రత పాటించక పోవడం తో అసహనం వ్యక్తం చేశారు. రోగుల ను పరిశీలించే టైంలో వైద్యులు ఎవరెవరు ఉన్నారని ఆరా తీశారు. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో వైద్యులు సమయానికి వస్తున్నారా లేదా అని అక్కడ ఉన్న సిబ్బంది ని అడగగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో కేసిట్ లను తెప్పించి ఏ వైద్యులు ఎప్పుడు వస్తున్నారో ఆరా తీసి విధులలో నిర్లక్ష్యం వహించిన వారి పై చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, సిబ్బంది తదితరులు ఉన్నారు జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# జాతీయ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకుని ప్రజలు తమ కోర్టు కేసులను త్వరగా పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : శనివారం పట్టణంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఎస్. శ్రీవాణతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేసులు సంవత్సరాలుగా కోర్టుల్లో పెండింగ్లో ఉండటం వల్ల ప్రజలు మానసికంగా, ఆర్థికంగా నష్టపోతున్నారని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలు రాజీకి వచ్చి త్వరితంగా న్యాయం పొందవచ్చని తెలిపారు. కోర్టు చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రశాంతంగా జీవించవచ్చన్నారు. ఇటీవల జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలు, నైతిక విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమాచార శాఖ కళాజాత బృందాల ద్వారా గ్రామాలలో విస్తృత ప్రచారం చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, పలు క్రిమినల్, సివిల్, కుటుంబ తగాదాలు, భూ వివాదాలు, ఆస్తి గొడవలు వంటి కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయవాదులు ప్రజలను లోక్ అదాలత్కు ప్రోత్సహించాలన్నారు. అనంతరం, లోక్ అదాలత్ ద్వారా తమ విడాకుల కేసును పరిష్కరించుకున్న భార్యాభర్తలను కలెక్టర్, న్యాయమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నరేందర్, కోర్టు అధికారులు, న్యాయవాదులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**సైబర్ క్రైమ్ లో అతి ముఖ్యమైనది గోల్డెన్ హవర్.**

**సైబర్ క్రైమ్ బాధితులు వెంటనే 1930 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ను సంప్రదించాలి.**

**ఈ వారంలో జిల్లాలో ఐదు ఫిర్యాదులు నమోదు.**

**ప్రజలకు మరింత నూతనంగా అవగాహన కల్పిస్తూ చైతన్య పరచాలని సూచన.**




అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : రోజురోజుకు ఆధునిక సమాజంలో సైబర్ క్రైమ్ నేరస్తులు నూతన పద్ధతులను ఉపయోగిస్తూ అమాయకులను బురిడీ కొట్టిస్తున్న సమయంలో అవగాహన అప్రమత్తతతోనే వాటిని అరికట్టించవచ్చని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ తెలియజేశారు. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ, సైబర్ క్రైమ్ గురైన వెంటనే 19 30 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ బాధితులు డబ్బును పోగొట్టుకున్న ఎడల గోల్డెన్ హవర్ అనగా ఒక గంటలోపు సంప్రదించినట్లయితే ఎక్కువ మొత్తం డబ్బులను బ్యాంకుల నందు హోల్డ్ చేసి వాటిని తిరిగి అందించే విధంగా కృషి చేయవచ్చని బాధితులు మోసపోయిన యెడల గంటలోపు ఫిర్యాదు చేస్తే మరింత ప్రయోజనం లభిస్తుందని తెలిపారు. సోషల్ మీడియా నందు వేధింపులకు గాని ఏపీకే ఫైల్స్, మొబైల్ హ్యాకింగ్, ఆన్లైన్ గేమ్స్ ఫ్రాడ్, బిజినెస్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్ అంటూ మార్కెట్లో సైబర్ నేరగాళ్లు వివిధ రకాల పద్ధతులను ఉపయోగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రజలు ఎంత అప్రమత్తతతో ఉంటే అంత జాగ్రత్తగా ఉంటూ తెలియని లింకులను అప్లికేషన్లను వాడకుండా ఉండటం మంచిదని సూచించారు. జిల్లాలో గతవారం ఐదు సైబర్ క్రైమ్ ఫిర్యాదులు అందయని తెలిపారు. వాటిలో కొన్ని వివరాలు పట్టణంలోని మహిళకు క్రెడిట్ కార్డు ద్వారా మహిళ అకౌంట్ నుండి తనకు తెలియకుండానే 15,460 రూపాయలను పోగొట్టుకోవడం జరిగిందని దానిపై సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. ఉట్నూర్ కి చెందిన మెస్రం అశోక్ అనే వ్యక్తి ఆన్లైన్లో టాస్కుల మీద టాస్కులను కేటాయించిన సైబర్ నేరగాడు అధిక డబ్బును ఆశ చూపి తన వద్ద నుండి డబ్బులు లాగే ప్రయత్నం చేశాడని అశోక్ సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేశారు ఆదిలాబాద్ పట్టణానికి చెందిన సిహెచ్ శివకుమార్ అనే వ్యక్తి టెలిగ్రామ్ నందు అధిక డబ్బు అత్యాశ చూపి ఆన్లైన్ నందు అధిక లాభాలు వస్తాయని అత్యాశ చూపి అతని వద్ద నుండి దాదాపు 5 లక్షల రూపాయలను తీసుకొని మోసం చేసిన ఘటనలో సైబర్ క్రైమ్ నందు ఫిర్యాదు చేశాడని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు బాధితులకు అందజేత ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



చెక్ ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : పేద ప్రజలంతా కూడా రోగాల బారిన పడి ఆసుపత్రికి వెళ్ళినప్పుడు లక్షల రూపాయలు బిల్లు కడతానే గాని కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్సలు దొరికేటువంటి పరిస్థితులు లేవని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదిలాబాద్ నియోజకవర్గ పరిధిలో గల 42 చెక్కుల సీఎంఆర్ఎఫ్ నిధుల చెక్కులను నాయకులతో కలిసి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు మాట్లాడుతూ.... ప్రభుత్వాలే పూర్తిగా మీకు వైద్యంలో అండగా ఉంటామని అనేక సందర్భాల్లో చెబుతున్నప్పటికీ ఆయా కార్పొరేట్ ఆసుపత్రిలో బిల్లులు రావడంలేదని మేము ట్రీట్మెంట్ ఇచ్చే పరిస్థితిలేమని రోగులను ఆసుపత్రి నుంచి బయటికి పంపించిన సందర్భాలు ఉన్నాయన్నారు. పేదల పడుతున్నటువంటి బాధలను ప్రత్యక్షంగా చూసానన్నారు. ఆయుష్మాన్ భారత్ లో, ఆరోగ్యశ్రీలో ప్రతి పేదవాళ్లు ఏ రోగం వచ్చిన, కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్ళిన రూ.పది లక్షలకు ఉచితంగా వైద్యం అందించేలా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అసెంబ్లీలో పలుసార్లు మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. రాబోయే రోజులలో పేదల అండ గా ఉండే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే.. ఒక్క రూపాయి లేకుండా పేదలకు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందేలా చేస్తాను అన్నారు పేదల జీవితాల్లో సంతోషం చూడగలుగుతామన్నారు. గొప్ప ఆలోచనతో అదిలాబాద్ జిల్లాలో 1, 50 కోట్లతో ప్రధానమంత్రి రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించారన్నారు. వైద్యులు లేక రోగులు హైదరాబాద్ నాగపూర్ వెళ్తున్నారన్నారు. ఇంత పెద్ద ఆపరేషన్ అయినా ఆదిలాబాద్ లోనే జరగాలని బలమైన కోరిక ఉందన్నారు. వైద్యుల కొత్త సమస్యను తీర్చాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్ ఆదినాథ్. దయాకర్. జోగు రవి, భీమ్ సన్ రెడ్డి. కేశవ్. కర్ణాకర్ రెడ్డి. సత్యానందం. సన్నీ మహేందర్. పోతరాజు రమేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ అన్ స్టాపబుల్ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:సంక్షేమం, అభివృద్ధి విషయాల్లో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్గా నిలుస్తున్న నేపథ్యంలో తమ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పలు దేశాల ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం హైదరాబాద్లోని బంజారాహిల్స్ తాజ్ డెక్కన్ హోటల్లో 'ఇంటర్నేషనల్ బిజినెస్ కొలాబరేషన్(ఐబీసీ)' ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్ %-% 2025'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొదట్లో చాలా మంది తెలంగాణ అభివృద్ధి అసాధ్యమన్నారని గుర్తు చేశారు. కానీ.. అనతి కాలంలోనే రాష్ట్రం అన్ స్టాపబుల్ అనే స్థాయికి ఎదిగిందని వివరించారు. రాష్ట్ర జీడీపీ 16.12 లక్షల కోట్లకు చేరిందన్నారు. 10.1 శాతం వృద్ధి రేటుతో దేశ సగటు (9.9శాతం)ను దాటేసిందని తెలిపారు. తలసరి ఆదాయం 3.79 లక్షలుందనీ, ఇది దేశ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువని చెప్పారు. ఏడాదిన్నర కాలంలోనే రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సేకరించగలిగామని వివరించారు. గత 14 నెలల్లో లైఫ్ సైన్సెస్లో రూ.40వేల కోట్ల పెట్టుబడులను సాధించామని వివరించారు. రెండు లక్షల ఉద్యోగాలు సృష్టించామని తెలిపారు. రాష్ట్ర జీడీపీలో సేవల రంగం వాటా 66.3 శాతం కాగా, దేశంలో ఇది 55 శాతంగా ఉందన్నారు. ఇవి అంకెలు కాదనీ, తెలంగాణ పురోగతికి నిదర్శనాలు' అని స్పష్టం చేశారు. 'ప్రతి భాగస్వామ్యం ఒక లావాదేవీ కాదు.. అది ఒక మార్పు అవుతుంది'అని చెప్పారు. అందుకే అంతర్జాతీయ భాగస్వామ్యాలతో తెలంగాణ పురోగతిని మరో అడుగు ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఆగ్రో ఇన్నోవేషన్, ఏఐ గవర్నెన్స్, స్మార్ట్ హెల్త్ సిస్టమ్స్, డిజిటల్ ఫార్మింగ్, ఫ్యూచర్ రెడీ ఎడ్యుకేషన్, సస్టైనబుల్ మానుఫ్యాక్చరింగ్, క్లీన్ ఎనర్జీ తదితర అంశాల్లో ప్రపంచ దేశాలతో పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కేవలం పెట్టుబడులు పెట్టేందుకు మాత్రమే ఇక్కడకు రావొద్దు.. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేందుకు కలిసి రావాలని ఆహ్వానించారు. 'బ్రెజిల్, జర్మనీ, రష్యా, కామెరూన్, మాల్టా, యూకే, బల్గరేయా, బెల్జియం, యూఏఈ, దుబాయి తదితర 25 దేశాల ప్రతినిధులు ఒకే వేదిక పైకి రావడం శుభపరిణామన్నారు. ఇది ఒక సదస్సుగా మిగిలిపోకుండా వివిధ దేశాల మధ్య సంస్కృతి, వ్యూహాలు, టెక్నాలజీ బదలాయింపునకు వారధిగా నిలవాలని శ్రీధర్బాబు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సహాకాలను ఆయా దేశాల్లోని పారిశ్రామికవేత్తలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ డిప్లొమేటిక్ రిలేషన్స్(ఐవోడీఆర్) మాల్టా గవర్నర్ లిల్లో మగ్రా, కార్యదర్శి మార్సెల్లో పట్టి, బెల్జియం ఎంపీ ఇవాన్ పెట్రోవ్, జర్మనీ డిప్లొమాట్ డానియల్ జెర్బిన్, అర్జెంటీనా ఎంపీ క్లాడియో సింగోలనీ, ఐబీసీ చైర్మెన్ సాల్మన్ గట్టు, డైరెక్టర్ గ్లోరియా సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు కీలక నిర్ణయం..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కర్ణాటకలో చాలా కాలం నుంచి బైక్ టాక్సీ సేవలపై వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం బైక్ టాక్సీ సేవలను బ్యాన్ చేయగా దీనిపై ప్రముఖ స్టార్టప్ రాపిడో కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై స్టే ఇవ్వాలని కోరింది. అయితే తాజాగా కర్ణాటక హైకోర్టు కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ జూన్ 16 నుంచి బైక్ టాక్సీ సేవలను నిలిపివేయాలని ఆదేశించింది. దీనికి కొన్ని రోజుల ముందు కర్ణాటక రవాణా శాఖ అక్కడ బైక్ టాక్సీ సేవలను ఆఫర్ చేస్తున్న కంపెనీలకు నోటీసులు పంపుతూ చట్టప్రకారం ఈ సేవలు అక్రమమైనవిగా పేర్కొంది. కమర్షియల్ వాహనాలను మాత్రమే పబ్లిక్ రవాణా కోసం బైక్ టాక్సీలుగా నడిపించేందుకు వీలవుతుందని తేల్చి చెప్పింది. ప్రస్తుతం కోర్టు తీర్పుతో ఓలా, ఉబెర్, రాపిడో వంటి సంస్థలు కర్ణాటక వ్యాప్తంగా తమ బైక్ టాక్సీ సేవలను మూసేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం కక్కిరిసిన బెంగళూరు లాంటి అధిక ట్రాఫిక్ ఉన్న నగరాల్లో తక్కువ రేటుకు వేగవంతమైన సేవలను బైక్ టాక్సీలు అందించటం తెలిసిందే. కానీ ప్రస్తుత చర్యలతో ఇకపై బైక్ టాక్సీ సేవలు అందుబాటులో ఉండబోవని వెల్లడైంది.

# అంధకారంలో గ్రామాలు

పెద్దవూర :అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికలు జరుగక పోవడం,కేంద్ర 15 వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోవడం తో గ్రామాల్లో వీధిలైట్లు లేక అంధకారంలో మగ్గుతున్నాయి.పంచాయతీల్లో వీధిలైట్ల ఏర్పాటు, నిర్వహణ పాలకవర్గానికి సవాల్‌గా మారుతోంది. కొత్త వీధిలైట్లు కొందామంటే నిధులు లేవు. మరోవైపు ఇప్పటికే ఉన్న వీధిలైట్ల నిర్వహణ తలకుమించిన భారమైంది.వీధిలైట్లు ఆన్, ఆఫ్ వున్నా కొన్ని గ్రామాల్లో వాటిని పగటిపూట కూడ వెలుగుతున్నాయి.దీంతో విద్యుత చార్జీల భారం పెరిగిపోతుండగా, మరోవైపు విద్యుత వృథా అవుతోంది. ఈపరిస్థితుల్లో వీధిలైట్లు లేని గ్రామాల్లో రాత్రిపూట అంధ కారంలోనే కాలం వెల్లబుచ్చుతున్నారు.

వెలగని వీధిదీపాలు

మండల పరిధిలోని 26 పంచాయతీలకు 48 అవాస గ్రామాలు ఉన్నాయి. ఈ పంచాయతీలలో చాలా వార్డుల్లో,వీధుల్లో వీధిలైట్లు వెలగక రాత్రిపూట అంధకారంలో జనం అవస్థలు పడుతున్నారు. రాత్రిళ్లు బయటికి రావాలంటే పాములు, తేళ్లు ఎక్కడ కాటేస్తాయోనని భయంతో ఉన్నారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు రాకపోవడం తో గ్రామ పంచాయతీల్లో నిధులు లేక అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.ప్రత్యేక అధికారుల పాలనలో అనేక గ్రామ పంచాయతీ సర్పంచులు వీధిలైట్ల కోసం రూ.లక్షల్లో ఖర్చుపెట్టారు. వీధిలైట్ల కొనుగోలు, తాగునీటి బోర్ల మరమ్మతు, డ్రైనేజీ శుభ్రత తదితర వాటికి ఖర్చుపెట్టగా బిల్లులు మాత్రం అందక ఆందోళనలో పడ్డారు.

అంధకారంలో గ్రామాలు

మండలంలోని నాయినవాని కుంట, పొట్టేవానితండ, తుంగతుర్తి, ఉట్లపల్లి, గర్నెకుంట, నీమా నాయక్ తండా, జయరాంతండా, పులిచర్ల, పోతునూరు,



కోమటికుంట తండా, పర్వేదుల, బట్టుగూడెం, ఇంకా అనేక గ్రామాల్లోని పలు వార్డుల్లో వీధిలైట్లు లేక రాత్రిపూట అంధకారంలో మగ్గుతున్నాయి. సర్పంచుల పదవీకాలం పూర్తి అయి 18 నెలలు అవుతుంది. ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించక పోవడంతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు నిల్చి పోయాయి.మండల కేంద్రానికి మూడు కిలోమీటర్లు దూరంలో వున్న నాయినవానికుంట ఒక చిన్న గ్రామం 100 కుటుంబాలు ఉంటాయి.ఆ గ్రామం లో 14 స్థంబాలకు వీధిలైట్లులేవు.మండలం 53 అవాస గ్రామాలలో అన్ని వార్డులకు లేక రాత్రివేల అంధకారంలో మగ్గుతున్నాయి.వర్షాకాలం ప్రారంభమై వర్షాలు కురుస్తునాయి.ఇప్పటికైన ప్రత్యేక అధికారులు గ్రామాల్లో వీధి లైట్లు వెలిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధి హామీ పనులపై రైతు సంతృప్తి..

పెద్దవూర :అమృత్ తెలంగాణ: మండల పరిధిలో ఉన్న రైతుబొడ్డు లింగయ్య పొలంలో కంప చెట్లు, చిన్నచిన్న బండరాళ్లు వుండిపోయి వ్యవసాయానికి ఇబ్బందిగా మారింది. దాంతో ఉపాధి హామీ పనులలో భాగంగా పనులు పనులు చేపట్టి అతి తక్కువ కాల వ్యవధిలో చెట్లను తొలగించి, మొద్దులను తీసి తనకు తనపొలం సేద్యం చేసుకోవడానికి అందించిన ఉపాధి హామీ కూలీలకు, అధికారులకు రైతు బోడ్డు లింగయ్య శనివారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ.. చెట్లు చేమలతో అడవిని తలవించేలా ఉన్న తన పొలంలో ఈసీ కొండయ్య, టెక్నికల్ అసిస్టెంట్ అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఊర శ్రీను, మేటి శ్రీనివాసచారి ఆధ్వర్యంలో 50 మంది కూలీలతో రెండు వారాలపాటు ఉపాధి హామీ పనులు నిర్వహించి సాగు చేసుకోవడానికి అనుకూలంగా తన పొలాన్ని మార్చినందుకు రైతుకృతజ్ఞతలు తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో ఖరీఫ్ సీజన్ కు సేద్యం చేసుకోవడానికి రైతుకు పొలాన్ని అందించడంతో సదరు రైతు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కర్నాటి వెంకట్ రెడ్డి, రమేష్, జోగు కోటేష్, జోగు రాజు, కర్నాటి శ్రీరామ్ రెడ్డి, పళ్ళ



జయపాల్ రెడ్డి, పుష్పలత, పద్మ, రాజేశ్వరి, సాంబయ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంతాపుర్ అంగన్వాడీకి అందని గుడ్లు..

మద్నూర్ : అమృత్ తెలంగాణ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అంగన్వాడి పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు ప్రతిరోజు మంచి పౌష్టికాహారం కోసం గుడ్లు అందిస్తున్నారు. అయితే తాజాగా మండల పరిధిలోని అంతాపూర్ అంగన్వాడీకి దాదాపు 15 రోజులుగా గుడ్లు సరఫరా కావడం లేదు. ఈ విషయాన్ని స్వయంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులు, అంగన్ వాడీ టీచరే చెబుతున్నారు. దీనివల్ల చిన్నారులకు పౌష్టికాహారం కరువైనట్లే అని చెప్పవచ్చు. ఈ క్రమంలో నవతెలంగాణ ఐసిడిఎస్ సూపర్వైజర్ కవితను వివరణ కోరగా.. గుడ్లు లేని విషయం అక్కడి అంగన్వాడీ టీచర్ మా దృష్టికి తేలేదని, గుడ్ల సరఫరా గురించి వెంటనే చర్యలు తీసుకొని ఆ కేంద్రానికి గుడ్లు అందించే విధంగా చూస్తామని వివరణ ఇచ్చారు.

# కేవీపీఎస్ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి..



పెద్దవూర : అమృత్ తెలంగాణ: ఈ నెల 22,23న కట్టంగూర్ మండల కేంద్రంలో జరిగే కేవీపీస్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కేవీపీఎస్జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో శిక్షణా తరగతుల కరపత్రాలను ఆవిష్కరణ చేసి మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అయినా నేడు దళిత గిరిజనుల అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. వీరి హక్కుల సాధనకై నిరంతర పోరాటం తప్ప ఏ మార్గం లేదని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రధానంగా దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను హత్యలను వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. అంటరానితనం కుల వివక్షను అంతం చేసి అంతిమంగా కుల నిర్మూలన లక్ష్యంతో కేవీపీఎస్ పనిచేస్తుందని అన్నారు దళితులు ఆత్మగౌరవంతో బతకాలని, కెవిపిఎస్ రాజులేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 22,23 తేదీలలో కట్టంగూర్ మండల కేంద్రంలో జరిగే కెవిపిఎస్ నల్లగొండ జిల్లా స్థాయి శిక్షణ తరగతులకు దళితులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దొంతాల నాగార్జున, దొరపల్లి మల్లయ్య, దుబ్బా పరమేష్, చుక్కా రమేష్, తరి రామకృష్ణ, ఊరే ప్రభాకర్, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిదీ ప్రశ్నించు.. ప్రశ్న ప్రగతికి మెట్టు

కంటేశ్వర్ :అమృత్ తెలంగాణ: రాజ్యాంగము చట్టాలపై అవగాహన అవసరమని, ప్రతిదీ ప్రశ్నించు కృష్ణ ప్రగతికి మెట్టు అని, విశ్వం మానవ సృష్టికి మూలం భౌతికం తప్ప భావం కాదు అని, శాస్త్రీయ దృక్పథం ఉండాలని జన విజ్ఞాన వేదిక జిల్లా క్లాసులలో వక్తలు ప్రసంగించారు. ఈ మేరకు శనివారం జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా క్లాసులు పెన్షనర్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. ఈ క్లాసుల్లో జన విజ్ఞాన వేదిక చరిత్ర పై కోయేడి నర్సింహులు, మన విశ్వం మానవ పరిణామంపై సురేష్ కావాలా రాజ్యాంగంపై సాయన్నలు వివిధ అంశాల పట్ల ఈ క్లాసులకు విచ్చేసిన ప్రతినిధులకు కార్యకర్తలకు అవగాహన చేశారు. ఉదయం మొదటి సెషన్ లో జన విజ్ఞాన వేదిక చరిత్ర గురించి కోయేడి నర్సింహులు మాట్లాడుతూ.. జనవిజ్ఞాన వేదిక 19 88 ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం రోజు ఆవిర్భవించిందని తెలిపారు. ఆవిర్భావం కంటే ముందు సమాజ మార్పు కోరే ఉద్యోగస్తులు ఇంజనీర్స్, డాక్టర్లు శాస్త్రవేత్తలు కలిసి భారత జన విజ్ఞాన జాత ద్వారా గ్రామాన్ని తెలుసుకో గ్రామాన్ని




మార్చుకో అనే కాన్సెప్ట్ పై కళాజాత తిప్పడం జరిగిందని అక్షరాస్యత, సారా వ్యతిరేక,పొదుపు ఉద్యమం లాంటి అనేక శాస్రియ అంశాల పై చైతన్య కార్యక్రమాలు నిర్వహించిన సైన్స్ ఉద్యమ సంస్థ జనవిజ్ఞాన వేదిక అనే వివరించారు. మన విశ్వం అనే అంశంపై సురేష్ కావాల్లా ప్రసంగిస్తూ విశ్వం మానవ మనగడ పుట్టుపూర్వోత్తరాలు భౌతిక భావవాదం ఖైగోలం, పదార్థం అనే అంశాల పట్ల ప్రజెంటేషన్ ఇచ్చారు. రాజ్యాంగంపై సాయన్న ప్రసంగిస్తూ రాజ్యాంగ ఆవశ్యకత,బాధ్యత హక్కులు, చట్టాలు తదితర అంశాల పై అవగాహన చేశారు.

# 'ముత్యమల్లే' మెరిసిన జాన్వీ జాన్వీ



ఈ కొత్త రూపంతో మతులు చెడగొడుతోంది. చూడటానికి కొంచెం సింపుల్ గా ఉన్నా కానీ, ముత్యాలు బీడ్స్ తో ఈ పొడవాటి లెహంగాను సర్వాంగ సుందరంగా డిజైనర్ మలిచారు. వేకువ ఝామును మంచు పూలు మిలమిల మెరిసాయి. కానీ ఈ దృశ్యంలో జాన్వీ కపూర్ మంచి ముత్యమల్లే మెరుస్తోంది. మెరుపు లాంటి జాన్వీ కుర్రకారు గుండెల్లో భడభాగ్నిని రాజేస్తోంది. ఈ సుందరమైన దృశ్యం కేన్స్ 2025 ఉత్సవాల్లో కనిపించింది. మొట్టమొదటి సారి జాన్వీ కపూర్ కేన్స్ లో ఆరంగేట్రం చేసింది. కేన్స్ లో తాను నటించిన 'హొూమ్ బౌండ్' స్క్రీనింగ్ లో ఈ అద్భుతమైన లుక్ తో కనిపించింది. జాన్వీ ఈ కొత్త రూపంతో మతులు చెడగొడుతోంది. చూడటానికి కొంచెం సింపుల్ గా ఉన్నా కానీ, ముత్యాలు బీడ్స్ తో ఈ పొడవాటి లెహంగాను సర్వాంగ సుందరంగా డిజైనర్ మలిచారు. ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ తరుణ్ తహిలియాని దీనిని డిజైన్ చేసారు. ఈ లుక్ లో గ్రేస్ ఉంది. గ్లామర్ ని సాంప్రదాయ బద్ధంగా ఎలివేట్ చేసే నైపుణ్యం కనిపించింది. ధడక్ తో ఆరంగేట్రం చేసిన జాన్వీ సహనటుడు ఇషాన్ ఖట్టర్ కూడా కేన్స్ 2025లో సందడి చేస్తుండడం విశేషం. అతడు విశాల్ జెత్వా కూడా జాన్వీతో పాటు కేన్స్ లో సందడి చేస్తూ కనిపించారు. ఈ ముగ్గురూ కేన్స్ 2025 లో 'హొూమ్ బౌండ్' ప్రపంచ ప్రీమియర్ కోసం ఆత్రుతగా కనిపించారు. ఈ ఉత్సవాల్లో జాన్వీ కపూర్ గురూజీ, ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్ కూడా ఉన్నారు. కరణ్ ధర్మ ప్రొడక్షన్స్ భాగస్వామి అయిన బిలియనీర్ అదర్ పూనవాలా భార్య నటాషా కూడా ఈ ఉత్సవాలలో సందడి చేసారు. జాన్వీతో సోదరి ఖుషీ కపూర్, ఆమె ప్రియుడు శిఖర్ పహారియా కూడా బృందంలో చేరారు. వారి స్నేహితుడు ఓర్హాన్ అవత్రమణి అలియాస్ ఓర్రీ కూడా సందడి చేయడం హాట్ టాపిగ్గా మారింది. నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన హొూమ్ బౌండ్ ప్రచారానికి మిత్రలు అంతా ఏకమవ్వడం విశేషం.

# తెలుగు దర్శకుడిపై నటి కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు

తాజాగా నటి సయామీ కౌర్ తన కెరీర్ ఆరంభంలో జరిగిన వేధింపుల ఘటనను గుర్తు చేసుకున్నారు. మీటూ ఉద్యమ పర్యవసానంలో చాలా మంది నటీమణులు మేల్ కోస్టార్స్ పై ఆరోపిస్తూ తెరపైకొచ్చారు. కొందరిపై కోర్టుల పరిధిలో విచారణలు జరిగాయి. ఏళ్ల తరబడి గ్యాప్ వచ్చాక ఆరోపించడం వల్ల ప్రయోజనం శూన్యం అని నిరూపణ అయింది. ఈ కేసుల్లో పోలీసులు సాక్ష్యాధారాలను సమర్పించడంలో విఫలమవుతున్నారు. ఇప్పటికీ కొన్నేళ్ల క్రితం జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ నటీమణులు కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు చేయడం హాట్ టాపిగ్గా మారుతోంది. తాజాగా నటి సయామీ కౌర్ తన కెరీర్ ఆరంభంలో జరిగిన వేధింపుల ఘటనను గుర్తు చేసుకున్నారు. పాపులర్ బాలీవుడ్ వెబ్ సైట్ తో మాట్లాడుతూ సయామీ సంచలన వ్యాఖ్యలు చేసారు. తనకు 19 -20 ఏళ్ల వయసు ఉన్నప్పుడు అవకాశాల కోసం ప్రయత్నించగా, ఆ సమయంలో ఒక మహిళా ఏజెంట్ తనను రాజీ పడాల్సిందిగా దర్శకుడు కోరినట్టు తెలిపింది. అవకాశం కావాలంటే రాజీ పడాలని ఆమె సూచించింది. ఒక మహిళ ఇంకో మహిళతో ఈ మాట చెప్పడం ఆశ్చర్యపరిచిందని సయామీ ఇంటర్వ్యూలో వెల్లడించింది. మేడమ్ మీరు ఏం చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదని అన్నాను. నేను పదే పదే దానిని రిపీట్ చేస్తూనే ఉన్నాను.. ఆపై చివరికి ఆమె ఇలా అంది. చూడండి.. మీరు అర్థం చేసుకోవాలి అని చెప్పింది. కానీ నేను ఆ మార్గంలో వెళ్లలేను. నా జీవితంలో నాకు కొన్ని పరిమితులు ఉన్నాయి. ఒక మహిళ ఇలా అనడం బాధించింది అని కూడా సయామీ ఇంటర్వ్యూలో అన్నారు. అయితే సయామీ ఖేర్ ఆ మహిళా కాస్టింగ్ ఏజెంట్ ఎవరో చెప్పలేదు. తనను కమిట్ మెంట్ అడిగిన దర్శకుడు ఎవరో కూడా వెల్లడించలేదు. ఆమె నన్ను రాజీ పడమని చెప్పిందని



మాత్రమే అన్నారు. సయామీ తెలుగు చిత్రం రేయ్ (2015)తో తెలుగులో నటనా రంగ ప్రవేశం చేసింది. మిర్జ్యా (2016)తో హిందీలో అరంగేట్రం చేసింది. మౌళి (2018), చోక్డ్ (2020), వైల్డ్ డాగ్ (2021), ఘూమర్ (2023) చిత్రాలలో నటించింది. ఆమె స్పెషల్ (2020), ఫాదు (2022) అనే వెబ్ సిరీస్‌లలో కూడా నటించింది. బాలీవుడ్ బబుల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సయామి ఖేర్ లైంగిక వేధింపుల ఆరోపణలు చేసారు. తెలుగు దర్శకుడు కమిట్మెంట్ అడిగాడని గుర్తు చేసుకున్నారు.

# అల్లు అర్జున్ అతిథిగా ఆ సంబరాలు..!

అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా విడుదల తర్వాత కొన్ని వారాల పాటు విదేశాల్లో విశ్రాంతి తీసుకున్నారు. టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ స్టార్‌డం పుష్ప 2తో ఒక్కసారిగా పెరిగి పోయింది. పాన్ ఇండియా రేంజ్‌లో స్టార్ హీరోల జాబితాలో చోటు దక్కించుకున్న అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో సినిమాను చేస్తున్నాడు. అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న బన్నీ-అట్లీ కాంబో మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభంకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి వీఎఫ్ఎక్స్ కంపెనీ ఈ సినిమా కోసం వర్క్ చేయబోతుంది. అంతే కాకుండా హాలీవుడ్ సినిమాలకు వర్క్ చేసిన సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం వర్క్ చేయబోతున్నట్లు సమాచారం అందుతోంది. మొత్తానికి వీరి కాంబో మూవీ తెలుగు, తమిళ ప్రేక్షకుల్లోనే కాకుండా పాన్ ఇండియా ప్రేక్షకులకు ఆసక్తిని రేకెత్తిస్తోంది. అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా విడుదల తర్వాత కొన్ని వారాల పాటు విదేశాల్లో విశ్రాంతి తీసుకున్నారు. అదే సమయంలో అట్లీ సినిమా కోసం ఫిజికల్‌గా రెడీ అయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోనే ప్రముఖ ట్రైనర్ సమక్షంలో రెడీ



అవుతున్న అల్లు అర్జున్ జులై నెలలో చిన్న బ్రేక్ తీసుకోబోతున్నట్లు సమాచారం అందుతోంది. యూఎస్‌లోని తెలుగు వారి కోసం ప్రత్యేక ఈవెంట్‌లో పాల్గొనేందుకు గాను అల్లు అర్జున్ వెళ్లనున్నారని సమాచారం అందుతోంది. జులైలో జరగబోతున్న 8వ అమెరికా తెలుగు సంబరాల్లో అల్లు అర్జున్ పాల్గొనేందుకు ఓకే చెప్పారు. ఇప్పటికే అల్లు అర్జున్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో నిర్వాహకులు అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఇస్మార్ట్ నిధి చీరలో అందాల విందు



సవ్యసాచి మరియు మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్ గా టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. మొదటి రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చుడంతో ఈ అమ్మడి కెరీర్ ముందుకు సాగడం కష్టమే అని అంతా భావించారు. కానీ అనూహ్యంగా ఈ అమ్మడికి ఇస్మార్ట్ సక్సెస్ దక్కడంతో కెరీర్ లో దూసుకు పోతుంది.రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమా లో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించి మెప్పించిన విషయం తెల్సిందే. ఆ సినిమా సూపర్ హిట్ అయిన వెంటనే పవన్ కళ్యాణ్ కు జోడీగా క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమా లో నటించే అవకాశం దక్కించుకుంది.సినిమాల్లో ఏ స్థాయిలోఅందాలను ఈ అమ్మడు ఆరబోస్తూ ఉంటుందో సోషల్ మీడియాలో అంతకు మించి అన్నట్లుగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉంటుంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి కలర్ ఇంకా బాడీ లాంగ్వేజ్ ఉన్న నిధి అగర్వాల్ ఏ ఫొటోలు షేర్ చేసినా కూడా జనాలు వావ్ అనాల్సిందే.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com